సరిపోయేలా విత్తనాలు, ఎరువులు

కలెక్టర్ ప్రియాంక ఆల

మాట్లాడుతున్న కలెక్టర్ ప్రియాంక ఆల

భద్రాద్రి కొత్తగూడెం, మే 8 (నమస్తే తెలంగాణ) : వర్షాకాలం సీజన్‌లో రైతుల సాగుకు సరిపోయే విధంగా విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలని భద్రాద్రి కలెక్టర్ ప్రియాంక ఆల ఆదేశించారు. జిల్లాలో రాబోయే వర్షాకాలం సీజన్‌కు సంబంధించిన విత్తనాలు, ఎరువుల ఏర్పాటు ప్రణాళికపై ఐడీవోసీ సమావేశ మందిరంలో బుధవారం సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాగు విస్తీర్ణానికి అనుగుణంగా పత్తి, మొక్కజొన్న, మిర్చి విత్తనాలను అందుబాటులో ఉంచాలని, పత్తి విత్తనాల ప్యాకెట్ రూ.864 చొప్పున మాత్రమే విక్రయించాలని ఆదేశించారు. నకిలీ విత్తనాలు అమ్మిన డీలర్లపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వానకాలంలో సాధారణ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నందున సాగు విస్తీర్ణం పెరుగుతుందని, దానికి అనుగుణంగా విత్తనాలను అందుబాటులో ఉంచేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో పత్తి 2,16,625 ఎకరాల్లో, మొక్కజొన్న 60,200, మిర్చి 32,168 ఎకరాల్లో సాగు ప్రణాళిక ఉన్నదని, విత్తనాలతో పాటు ఎరువులు అందుకు అనుగుణంగా అందుబాటులో ఉంచాలన్నారు. విత్తనాలు అమ్మే డీలర్లు రైతులకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని, లూజుగా, గుడ్డ సంచుల్లో ఉన్న విత్తనాలను కొనొద్దన్నారు. ఉపాధిహామీ పథకంలో భాగంగా చెరువుల్లో నుంచి తీసిన పూడిక మట్టిని పంట చేలకు వాడుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో వ్యవసాయాధికారి బాబురావు, జిల్లా ఉద్యాన అధికారి సూర్యనారాయణ, జిల్లా సహకార శాఖ అధికారి ఖుర్షీద్, డివిజన్, మండల వ్యవసాయాధికారులు, విత్తనాలు, ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో వసతులన్నీ ఉండాలి : కలెక్టర్

భద్రాద్రి కొత్తగూడెం, మే 8 (నమస్తే తెలంగాణ): పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలని అధికారులను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక ఆల ఆదేశించారు. ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులందరితో ఆమె బుధవారం టెలీకాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలింగ్ కేంద్రాల వద్ద టెంట్, మంచినీరు, కరెంట్, నీటి సదుపాయంతో టాయిలెట్లు తప్పనిసరిగా సిద్ధం చేయాలని ఎంపీడీవోలను ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. తాత్కాలిక మరమ్మతులతో సరిపెట్టవద్దని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరచారి తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలి

భద్రాద్రి కొత్తగూడెం, మే 8 (నమస్తే తెలంగాణ) : ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. బుధవారం ఐడీవోసీ కార్యాలయంలో డీఆర్‌డీవో, డీడబ్ల్యూవో, మెప్మా ఆధ్వర్యంలో ఓటరు అవేర్‌నెస్ ప్రోగ్రాం స్వీప్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మహిళలందరి చేత ఓటు హక్కు వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. పోలింగ్ రోజైన 13న సెలవు దినంగా ప్రకటించినట్లు కలెక్టర్ చెప్పారు. ఆరోజు కచ్చితంగా అందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో విద్యాచందన, డీడబ్ల్యూవో విజేత, పరిపాలన అధికారి గనర్యా, మెప్మా పీడీ రాజేశ్, డీఆర్‌డీఏ సిబ్బంది పాల్గొన్నారు.

చెక్‌పోస్ట్‌లను తనిఖీ చేసిన ఎస్పీ

వివరాలు తెలుసుకుంటున్న ఎస్పీ రోహిత్

ఇల్లెందు/టేకులపల్లి, మే 8: ఇల్లెందు నియోజకవర్గంలోని టేకులపల్లి, బొమ్మనపల్లి, లలితాపురం వద్ద ఉన్న అంతర్ జిల్లా సరిహద్దు చెక్‌పోస్టులను ఎస్పీ రోహిత్ రాజు బుధవారం తనిఖీ చేశారు. పట్టణంలోని సింగరేణి ఎయిడెడ్ హైస్కూల్‌లోని స్ట్రాంగ్ రూం వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఇల్లెందు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి పోలింగ్ స్టేషన్లు, రూట్ మ్యాప్‌ల వివరాలను తెలుసుకున్నారు. డీఎస్‌పీ చంద్రభాను, సీఐ కరుణాకర్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, ఎస్సై సందీప్ పాల్గొన్నారు.

దమ్మపేట: ఉపాధి కూలీలను ఓట్లు అర్థిస్తున్న మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు

చండ్రుగొండ: ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న వగ్గెల పూజ

అశ్వారావుపేట రూరల్: ప్రచారం చేస్తున్న ఎంపీపీ జల్లిపల్లి

కాంగ్రెస్ హామీలపై ఆ పార్టీ నాయకులను నిలదీయండి

చండ్రుగొండ, మే 8: అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుపై కాంగ్రెస్ నాయకులను ప్రజలు ఎక్కడికక్కడ నిలదీయాలని బీఆర్ఎస్ అశ్వారావుపేట నియోజకవర్గ నాయకురాలు వగ్గెల పూజ కోరారు. మండలంలోని తిప్పనపల్లి పంచాయతీలో ఉపాధి హామీ పథకం పనుల వద్దకు వెళ్లి, అక్కడి కూలీలను కలుసుకున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావును కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఆమె మాట్లాడుతూ... రైతుల రుణం మాఫీ చేయని, ఇతరత్రా హామీలను అమలు చేయని కాంగ్రెస్‌కు ఎందుకు ఓటు వేయాలో ఆ పార్టీ నాయకులను నిలదీయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కొణకండ్ల వెంకటరెడ్డి, దారా వెంకటేశ్వరరావు, రామిశెట్టి సరళ, గాదె లింగయ్య, సూర వెంకటేశ్వరరావు, మేడా మోహన్‌రావు, సత్తి నాగేశ్వరరావు, మార్తి సత్యనారాయణ, గుగులోత్ రమేష్, కళ్లెం వెంకటేశ్వర్లు, సయ్యద్ గఫార్‌మియా, కావూరి రమేష్, అంచ శ్రీను, వేల్పుల లింగమూర్తి, అప్జల్, ఆసిఫ్, యాకూబ్, మైమూద్ తదితరులు పాల్గొన్నారు.

అశ్వారావుపేట టౌన్, మే 8: బీర్ఎస్‌ను గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు పట్టణంలో బుధవారం విస్తృతంగా ప్రచారం చేశారు. కేసీఆర్ ప్రభుత్వ పథకాలను, చేసిన పనులను, హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు.

అశ్వారావుపేట రూరల్, మే 8: నామా నాగేశ్వరరావును గెలిపించాలని కోరుతూ మండలంలోని అచ్యుతాపురం, మద్ది కొండ, జమ్మిగూడెం పంచాయతీల్లో ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి ప్రచారం చేశారు. నాయకులు యూఎస్ ప్రకాష్ రావు, తాడేపల్లి రవి, కాసాని చంద్రమోహన్, అంకత మల్లికార్జునరావు, మందపాటి మోహనరెడ్డి, మారుతి లలిత, పొట్టా రాజులు, గాలి రాంబాబు, గడ్డం చిట్టిబాబు, పెంబుల ప్రసాద్, బిర్రం వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కొత్తగూడెం టౌన్: ప్రచారం చేస్తున్న కనుకుంట్ల రాములమ్మ

దమ్మపేట, మే 8: నామా నాగేశ్వరరావును గెలిపించాలని కోరుతూ అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు బుధవారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి మండలంలో ప్రచారం నిర్వహించారు. మందలపల్లి గ్రామ శివారులో ఉపాధి పనుల వద్దకు కూలీలను కలిసి ఓట్లు అర్థించారు. నాయకులు దేవరపల్లి అజయ్‌కుమార్, రావు జోగేశ్వరరావు, గారపాటి సూర్యనారాయణ, దారా యుగంధర్, పాకనాటి శ్రీను, అడపా కృష్ణయ్య పాల్గొన్నారు.

అన్నపురెడ్డిపల్లి, మే 8: నామా నాగేశ్వరరావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బోయినపల్లి సుధాకర్‌రావు బుధవారం మండలంలోని పెద్దిరెడ్డిగూడెం పంచాయతీలో ప్రచారం చేశారు. ఉపాధి కూలీలను కలిసి ఓట్లు అర్థించారు. నాయకులు వేముల హరీష్, బోయినపల్లి గోపీనాథ్, వద్ది వెంకటేష్ పాల్గొన్నారు.

చుంచుపల్లి, మే 8: మండలంలోని రుద్రంపూర్ పంచాయతీలో టీఆర్‌వీఎస్ నాయకుడు బావు సతీష్ ప్రచారం చేశారు. నాయకులు లడ్డ అజయ్, శ్రీరాముల శ్రీనివాస్, నిలికొండ సతీస్, ముఖేష్, యూసుఫ్, జయరాజు పాల్గొన్నారు.

కొత్తగూడెం టౌన్, మే 8: నామా నాగేశ్వరరావును గెలిపించాలని కోరుతూ సుజాతనగర్ మండలంలో బీఆర్ఎస్ నాయకులు కనుకుంట్ల రాములమ్మ, కత్తి బాలకృష్ణ బుధవారం ప్రచారం చేశారు.

జూలూరుపాడు, మే 7: నామా గెలుపు కోరుతూ మండలంలో బీఆర్ఎస్ నాయకులు బుధవారం ప్రచారం చేశారు. లకావత్ గిరిబాబు, యల్లంకి సత్యనారాయణ, పోలుదాసు కృష్ణమూర్తి, యదళ్లపల్లి వీరభద్రం, చావా వెంకటరామారావు, భూక్యా సేవ, భూక్యా రాములు పాల్గొన్నారు.

ములకలపల్లి, మే 8: మండలంలోని తాళ్లవాయి పంచాయతీ రింగిరెడ్డిపల్లి, రాజుపేట గ్రామాల్లో ఉపాధి హామీ పనుల వద్ద కూలీలను జడ్పీటీసీ సభ్యురాలు సున్నం నాగమణి బుధవారం కలిశారు. కారు గుర్తుపై ఓటు వేసి నామా నాగేశ్వరరావును గెలిపించాలని కోరారు. నాయకులు మోరంపూడి అప్పారావు, బైటి రాజేష్, బైటి రాము, సూరం పుల్లారావు, పొక్కిలి రాజు, గూడపాటి సురేష్, బాలక్రిష్ణ, పత్తి బిక్షం, ప్రమోద్, డానియల్, సత్తిపండు, కృష్ణ పాల్గొన్నారు.

పాల్వంచ, మే 8: నామా నాగేశ్వరరావు గెలుపును కాంక్షిస్తూ పాల్వంచలో బుధవారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. మంతపురి రాజుగౌడ్, కిలారు నాగేశ్వరరావు, మల్లెల రవిచంద్ర, కనగాల బాలకృష్ణ, సమ్మయ్య గౌడ్, కాకా పృథ్వీరాజ్ పాల్గొన్నారు.

కొత్తగూడెం అర్బన్, మే 8: నామా నాగేశ్వరరావును గెలిపించాలని కోరుతూ పట్టణంలోని 29వ వార్డులో బీఆర్ఎస్ నాయకులు బుధవారం ఇంటింటి ప్రచారం చేశారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో క్రికెట్ ఆడుతున్న కవిత

మాట్లాడుతున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు

ఇల్లెందు రూరల్: ఇల్లెందులో ప్రచారం నిర్వహిస్తున్న దిండిగాల రాజేందర్

అభివృద్ధి జరగాలంటే కారు గుర్తుకే ఓటేయ్యండి

- ఎంపీ అభ్యర్థి కవిత

భద్రాచలం, మే 8 : అభివృద్ధి జరగాలంటే కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని బీఆర్ఎస్ మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత అన్నారు. బుధవారం ఉదయం ఆమె భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో మార్నింగ్ వాకర్స్‌ను కలిసి ఓట్లు అభ్యర్థించారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందన్నారు. మీ ఆడబిడ్డగా బరిలో నిలిచా.. ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో భద్రాచలం మండల బీఆర్ఎస్ సమన్వయ కమిటీ సభ్యులు మానె రామకృష్ణ, రావుల పల్లి రాంప్రసాద్, ఆకోజు సునీల్, కోలా రాజు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపు కోసం కృషి చేయాలి : రేగా కాంతారావు

అశ్వాపురం, మే 8 : మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి మాలోతు కవిత గెలుపు కోసం ప్రతిఒక్క కార్యకర్త సైనికుల్లా పని చేయాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. బీఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకుడు కొల్లు మల్లారెడ్డి నివాసంలో బుధవారం ఏర్పాటు చేసిన పార్లమెంట్ ఎన్నికల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఐదేండ్లు బీఆర్ఎస్ ఎంపీగా కొనసాగిన కవిత ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి చేశారని, మరోమారు మాను కోట గడ్డపై గులాబీజెండా ఎగురవేయాలని అన్నారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోతు కవిత, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, జడ్పీటీసీ సూదిరెడ్డి సులక్షణ, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు కోడి అమరేందర్, నాయకులు గోపిరెడ్డి, మర్రి మల్లారెడ్డి, కొల్లు మల్లారెడ్డి, ఈదర సత్యనారాయణ, ఎంపీటీసీ తాటి పూజిత, మేడవరపు సుధీర్, శివారపు డాక్టర్ బాబు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బూర్గంపాడు: మోరంపల్లిబంజర్‌లో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న శ్రీలత

ఇల్లెందు రూరల్, మే 8: బీఆర్ఎస్ మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవితను గెలిపించాలని కోరుతూ పార్టీ నాయకుడు దిండిగాల రాజేందర్ బుధవారం ఇల్లెందు పట్టణంలో విస్తృతంగా ప్రచారం చేశారు. నాయకులు జేకే శ్రీను, రంగనాథ్, సిలివేరు సత్యనారాయణ, పరుచూరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

టేకులపల్లి, మే 8: మాలోత్ కవితను గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వరప్రసాద్, సొసైటీ చైర్మన్ లక్కినేని సురేందర్‌రావు బుధవారం ప్రచారం నిర్వహించారు. నాయకులు చీమల సత్యనారాయణ, బర్మావత్ శివకృష్ణ, పూజారి వెంకట్, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, భద్రం తదితరులు పాల్గొన్నారు.

దుమ్ముగూడెం, మే 8: మాలోత్ కవితను గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బుధవారం మండలంలోని తూరుబాక, రామకృష్ణాపురం, బండారుగూడెం గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు అన్నె సత్యనారాయణమూర్తి, నాయకులు బొల్లి వెంకట్రావు, భూక్యా చందు, కుమ్మరికుంట సూర్య, మోతుకూరి శ్రీకాంత్, బొల్ల రవీంద్ర, బూడిద పుల్లారావు, బూరం భూపతి, చెలికాని వెంకన్న పాల్గొన్నారు.

బూర్గంపహాడ్, మే 8: మండలంలోని మోరంపల్లిబంజర్‌లో జడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, సోంపల్లిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమణారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నాయకులు చేతుల పెద్దవీర్రాజు, గంగుల చంద్రశేఖర్‌రెడ్డి, బత్తుల రామకొండారెడ్డి, కామసాని వెంకటేశ్వర్లు, బండారు సోమయ్య, పద్మ, విజయలక్ష్మి పాల్గొన్నారు.

సారపాక, మే 8: మాలోత్ కవితను గెలిపించాలని కోరుతూ మండలంలోని సారపాక, కోయగూడెం, తాళ్లగొమ్మూరు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు బుధవారం ప్రచారం చేశారు. బిక్కసాని శ్రీనివాసరావు, జలగం జగదీష్, కొనకంచి శ్రీను, తుపాకుల రామలక్ష్మి, కొయ్యల పుల్లారావు, చుక్కపల్లి బాలాజీ, చల్లకోటి పూర్ణ, పంగి సురేష్, తిరుపతి ఏసోబు పాల్గొన్నారు.

చర్ల, మే 8: స్థానిక సీఆర్ కాలనీ, కొడిపెగుంపు, సాలేబజారులో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సోయం రాజారావు, పోలిన లంకరాజు, దొడ్డి తాతారావు, ముమ్మనేని అరవింద్, చింతా నాగబాబు, పోలూరి సుజాత తదితరులు పాల్గొన్నారు.

మణుగూరు టౌన్, మే 8 : మండలంలోని గుట్టమల్లారం, సమితిసింగారం గ్రామాల్లో ఉపాధి పనులు నిర్వహిస్తున్న కూలీలను కలిసి మాలోతు కవితను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మణుగూరు జడ్పీటీసీ పోశం నరసింహారావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు విస్తృతంగా ప్రచారం చేశారు. ముత్తయ్య, ప్రసాద్, రమణ, మల్లేష్, రవి, జావిద్, రాంరెడ్డి, వెంకటరెడ్డి, వీరన్నబాబు, శ్రీను పాల్గొన్నారు.

పినపాక, మే 8 : కారుగుర్తుపై ఓటు వేసి మాలోతు కవితను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సతీష్‌రెడ్డి కోరారు. భూపాలపట్నం చెరువులో ఉపాధిహామీ కూలీలను కలిసి ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో వెంకటేశ్వరరెడ్డి, రమేష్, రజిని, అంకిరెడ్డి, సుధాకర్ రెడ్డి, వసంత, కాంతమ్మ, యశోద, సారమ్మ, మారయ్య పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

CHANGE OF NAME

★ I, MOHAMMAD JAFFAR (OLD NAME) R/O. H.NO.1-3-40, BUDIDAGADDA, KOTHAGUDEM, BHADRADRI KOTHAGUDEM DIST, TELANGANA.CHANGED MY NAME AS MOHAMMAD JAFFAR QURESHI (NEW NAME), S/O MOHAMMAD NANHE SAHEB.

KMM

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

'సాగునీరు సకాలంలో అందించాలి'

దుమ్ముగూడెం, మే 8 : మండలంలో వచ్చే వానాకాలం వరిపంట సాగుచేసే రైతులందరికీ సాగునీరు సకాలంలో అందించేలా నీటిపారుదలశాఖ అధికారులు చర్యలు చేపట్టాలని ఎంపీడీవో ఈదయ్య అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని, అవసరమైతే ట్యాంకుల ద్వారా నీటిని అందించాలని పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీ ప్రత్యేక అధికారులను ఆదేశించారు. ఎంపీపీ రేసు లక్ష్మి, ఎంపీవో ముత్యాలరావు, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

'కన్నీటి' వర్షం

అశ్వారావుపేట, మే 8: మండలవ్యాప్తంగా మంగళవారం కురిసిన అకాల వర్షం.. రైతులకు కన్నీళ్లు మిగిల్చింది. చేతికందిన పంట నాణ్యత దెబ్బతిన్నది. ఉద్యాన పంటలు నేలకొరిగాయి. అశ్వారావుపేట, ఊట్లపల్లి, జమ్మిగూడెం, మద్ది కొండ, అచ్యుతాపురం ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయానికి సిద్ధం చేసిన ధాన్యం రాశులు వర్షంతో పూర్తిగా తడిచాయి. ఈ ధాన్యాన్ని ఆ కేంద్రాల్లోనే రైతులు ఆరబెడుతున్నారు. నారంవారిగూడెం, అచ్యుతాపురం, మొద్దులగూడెం, కొత్తూరు గ్రామాల్లో వేరుశనన పనలు తడిచాయి. వాటిని రైతులు వర్షపు నీటి నుంచి వేరు చేసి ఆరబెడుతున్నారు. వర్షంతోపాటు వీచిన ఈదురు గాలులకు గుర్రాల చెరువు గ్రామ సమీపంలోని అరటి తోటలు నేలకూలాయి. మామిడి కాయలు రాలాయి.

తడిచిన వేరుశనగ పంటను చూపుతున్న రైతు



నేలకొరిగిన అరట తోట

అశ్వారావుపేట ఆస్పత్రిలో ఆర్థో సేవలు

అశ్వారావుపేట, మే 8: స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఆర్థో సేవలు బుధవారం అందుబాటులోకి వచ్చాయి. ఆర్థోపెడిక్ డాక్టర్ డాక్టర్ వినయ్‌కుమార్‌ను డీసీహెచ్ఎస్ డాక్టర్ రవి బాబు నియమించారు. ఆర్థో సేవల కోసం ఇప్పటి వరకు సత్తుపల్లి, పాల్వంచ, ఖమ్మం ఆసుపత్రులకు వెళ్లాల్సి వచ్చేదని, ఇప్పుడు తమ ఆస్పత్రిలోనే ఈ సేవలు అందుబాటులోకి వచ్చాయని సూపరింటెండెంట్ డాక్టర్ విజయ్ కుమార్ చెప్పారు.

భర్త కన్పించడం లేదని భార్య ఫిర్యాదు

పాల్వంచ రూరల్, మే 8: తన భర్త కన్పించడం లేదంటూ మండలంలోని జగన్నాథపురం నివాసి ధరావత్ రేవతి బుధవారం రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు తెలిపిన వివరాలు.. జగన్నాథపురంలో ఉంటున్న ధరావత్ బాబూరావు(లారీ డ్రైవర్)–రేవతి దంపతుల మధ్య కొన్నాళ్ల నుంచి తరచూ గొడవలు జరుగుతున్నాయి. భార్యతో బాబూరావు మంగళవారం ఘర్షణ పడి ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఆమె అన్నిచోట్ల ఆరా తీసినప్పటికీ జాడ తెలియకపోవడంతో బుధవారం పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

తలసేమియాను అరికట్టాలి

భద్రాచలం, మే 8 : తలసేమియా వ్యాధిని అరికట్టాలని, ప్రజలందరూ రక్తదానం చేసి తోటివారి ప్రాణాలను కాపాడాలని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ(ఐఆర్‌సీఎస్) జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎస్ఎల్ కాంతారావు అన్నారు. బుధవారం ఐఆర్‌సీఎస్ ఆధ్వర్యంలో ప్రపంచ తలసేమియా దినోత్సవం నిర్వహించారు. రక్తదానం చేసి ఎంతోమంది ప్రాణాలను కాపాడిన బ్లడ్ ఆర్గనైజర్ కొప్పుల మురళి, వెంకట్, ఎం గణేష్, భరత్, ఏ వెంకన్న, వినయ్‌కుమార్, ఈశ్వరరావు, తరుణ్‌ను సత్కరించారు.

తాగునీరు ఇవ్వాలని రాస్తారోకో

జూలూరుపాడు, మే 8: మండలంలోని చింతలతండా పంచాయతీ లైన్‌తాండా గ్రామస్తులు తాగునీటి కోసం బుధవారం రోడ్డుపై బైఠాయించారు. నెల రోజులుగా తాగునీరు అందక ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని ఆవేదన, ఆగ్రహం వ్యక్తం చేశారు.

మావోయిస్టుల హత్యాయత్నం

కొత్తగూడెం క్రైం, మే 8: పోలీస్ ఇన్ఫార్మర్ నెపంతో ఓ గ్రామస్తుడి హత్యకు మావోయిస్టులు యత్నించారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నారాయణ్‌పూర్ జిల్లా చోటేడోంగర్ ప్రాంతంలోని కాలేపాడ్ గ్రామస్తుడి మంగళవారం రాత్రి మావోయిస్టులు గొడ్డలితో దాడి చేశారు. ఇతడు పోలీస్ ఇన్ఫార్మర్‌గా వ్యవహరిస్తున్నాడని పేర్కొంటూ లేఖ వదిలారు. అతడు మృతిచెందినట్లుగా భావించి వెళ్లిపోయారు. ఈ సమాచారంతో జవాన్లు అక్కడకు చేరుకుని, క్షతగాత్రుడిని నారాయణ్‌పూర్ జిల్లా ఆసుపత్రికి తరలించారు.

విద్యుత్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

కొణిజర్ల, మే 8 : విద్యుత్‌శాఖ కార్మికులు, సిబ్బంది విధి నిర్వహణలో ప్రమాదాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని విద్యుత్‌శాఖ ఏడీఈ తిలక్ సూచించారు.విద్యుత్ భద్రతా వారోత్సవాల సందర్భంగా బుధవారం పెద్దగోపతిలో సబ్ డివిజన్ సిబ్బందికి జాగ్రత్తలను వివరించారు. విద్యుత్‌శాఖ ఇచ్చే భద్రతా పరికరాలను వినియోగించుకోవాలని అన్నారు. ఏఈలు రాయల సురేశ్, వెంకన్న, స్వామి, ఉమామహేశ్వరి, సబ్ ఇంజినీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

డిగ్రీలో ప్రవేశానికి ఆహ్వానం

అశ్వారావుపేట, మే 8: స్థానిక డిగ్రీ కాలేజీలో ప్రవేశానికి ఈ నెల 27వ రకు దరఖాస్తు చేసుకోవచ్చని ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ కె.విజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 3న సీట్ల కేటాయింపు ఉంటుందని పేర్కొన్నారు.

రికార్డుల తనిఖీ

అశ్వారావుపేట టౌన్, మే 8: స్థానిక పంచాయతీ కార్యాలయంలోని రికార్డులను డీఎల్‌పీవో రాజీవ్‌కుమార్ బుధవారం తనిఖీ చేశారు. ఈవో గజవెల్లి హరికృష్ణ పాల్గొన్నారు

ఘనంగా రామయ్య నిత్యకల్యాణం

భద్రాచలం, మే 8 : భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో బుధవారం రామయ్య నిత్యకల్యాణం ఘనంగా నిర్వహించారు. కల్యాణమూర్తులకు ప్రాకార మండపంలో అభిషేక తిరుమంజనం నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్య హోమాలు, నిత్య బలిహరణం తదితర నిత్య పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం స్వామివారి నిత్య కల్యాణమూర్తులను బేడా మండపానికి తీసుకొచ్చి శాస్త్రోక్తంగా నిత్య కల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు స్వామివారి ప్రసాదాలు, శేషవస్త్రాలను అందజేశారు.

భగవద్రామానుజుల వారి తిరునక్షత్రం ప్రారంభం

భగవద్రామానుజుల వారి తిరునక్షత్రాన్ని పురస్కరించుకొని ఉదయం ఉపాలయంలో ఉన్న భగవద్రామానుజుల వారి ఉత్సవమూర్తికి అభిషేక తిరుమంజనం వైభవంగా జరిపారు. రామానుజుల వారికి ఊర్ధ్వపుండ్రధారణ, నూతన కాషాయ వస్త్రాలు, మెడలో పూలమాలలను అలంకరించారు. అనంతరం శఠారి, పంచ ముద్రికలను సమర్పించారు.

రూ.లక్ష నగదు పట్టివేత

మణుగూరు టౌన్, మే 8 : లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా పోలీసులు ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో బుధవారం మండలంలోని అశోక్‌నగర్ వద్ద ఎటువంటి అధారం లేకుండా తరలిస్తున్న ఓ వ్యక్తి నుంచి రూ.లక్ష నగదును పట్టుకున్నట్లు ఎస్ఐ రాజేష్‌కుమార్ తెలిపారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి తనిఖీ నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

పోలిం